Registered No. M 1118

పత్రిక ఒకటికి 9 పైసలు

ఆంధ్రపత్రిక


ప్రతిదినము ప్రకటింపబడును

VOL. 3. | చెన్నపట్టణము 1916 నం॥ జూలైనెల 8 వ తేది శనివారము | NO 84

సంపుటము. 3. | నళనామసంవత్సరఆషాఢమాస శుద్ధ అష్టమి. | సంచిక 84

పెట్టరే వేలెంటు ఆయిల్ ఇంజనులు.

సులభమును యంత్రికములును - చక్కని పనితీరును - స్థూలనిర్మాణమును, విరాటంకమును ముచ్చటైన నడకయు ఈయంత్రికులకు గొప్ప ప్రఖ్యాతినిదెచ్చినవి. అన్ని పరిమాణములలోని యంత్రికులను ఆపరిమ్రక్రితమయిన (Crud చమురుతోనైనను, మంచి చమురుతోనైనను, నిఃవయోన్న నూనెతోనైనను, చక్కగా నడుపవచ్చును.



పెట్టరు ఇంజనుల ప్రత్యేక ఉపయోగములు.

1. తరంతటనే లేంపులేని జే రకులొక్కటిఅపగల గొట్టము గలదు. ప్రారంభింపబడిన పై లెంపు ఆవశరమురాలేదు.

2. తగులబడిపోకుండనుండు రకులొక్కటిఅపగలగొట్టములు ఇతర యంత్రికుల యందు గొన్ని వారములలో చెడి పోవును. ఇట గొన్ని పత్తర మూలకు చెడిపోవును.

3. ప్రేలుడు ఒత్తిడిని తగ్గించుటచే, యంత్రము స్వాధీనమున నుండును. 4. కష్టక్రకులబడుట మిక్కిలి తక్కువ. నడు పుటకు కాతలసినంతకంటె నెక్కువచమ్ము బృధాగాకాలదు. 5 త్వరలో నడపింపవచ్చును ఏ పరిమాణపుదానైనవర్ నిమిష ములలో నడపవచ్చును. 6. బలకరములయిన పనిచేయు భాగములకు గొన్నిటి ఎక్కువగా జకపరచి, స్థూలముగా నిర్మింప బడిన దగుటచే ఎక్కువకాలము పనిచేయును. 7. పీటరు ఇంజనులు విరామము లేనుండ పనిచేయుటకు తగినవి. 8. పనిచేయు భాగములు బహు కొద్దియగుటచేత నిర్మాణయుతిమంతము. 9. ముఖ్యముగ పనిచేయుభాగములకు లేక చక్రమునకు అపాయము సంభవించినప్పుడు నూని సప్లయి తనంతట ఆగిపోవును. ఆయిలరులన యంత్రము నిలుచును. కావున సురక్షితముగ నుండును. అనేకపరిమాణములలో స్టాకులో నున్నవి. కొలుకుగాని, ఇతర విమయములకుగాని దయచేసి మాకు వ్రాసికొనుడు.

బెస్టు అండు కంపెని, లిమిటెడ్, ఇంజనీయరింగు డిపార్టుమెంటు, మదరాసు.

ఓం

భూత, ప్రేత, పిశాచ, పీడ నివారిణి. బాలగ్రహ, అకాల మృత్యు సంహారిణి.

వెల రూ. 1—4—0. **దేవదత్త విభూతి** తపాలా ఖర్చులు ప్రత్యేకము.

పరమపావనంబగు నీ విభూతి మంత్రి యుక్తముగా నొక ఈశ్వరోపాసకునిచే సమకూర్చబడిన దగుటచే సాధారణముగా చంటి బిడ్డలకు, సూతికా గృహములను, మనో దుర్బలులకు స్త్రీ పురుషాదులకు ఆవహించి పీడించు గ్రహబాధలను నివారణజేసి సౌభాగ్యపరంపరగ సొనఫ్టలతో జతుర్విధమై, బంధవిమోచన, కలహ శాంతి, సర్వగ్రహ శాంతి మొదలగు మనోవాంఛలను సిద్ధించుచు, ఈశ్వర భక్తివంజ అనురాగ వంతులుగన, విద్యార్థులను భారతీయ పుత్రులుగను జేయగలదిని. ఇట్టి అద్భుత ప్రాప్తికరమైనట్టిదీ, సర్వ అరిష్ట శాంతి చాయినియు గల నీ దివ్య విభూతిని ఏకులందరు ఉపయోగపుచి వదాశీవుని కృపకే ఆభీష్ట సిద్ధిని గాంతురు. దీనికి సందేహము లేదు. ఇందుకు ప్రతిఫలముగా మహోజనులు భక్తితో నిచ్చు దక్షిణను ఈశ్వరార్పితముగా బీద నారాయణుల సంరక్షణకుగాను వినియోగించబడును.

ఇదిగాక ఈ మహాదేవాశ్రయమున ఎట్టి ప్రతిఫలములు కోరకయే యోగశక్తిచే వ్యాధులు నివారణ జేయబడును.

473 చిరునామా:— మహాదేవాశ్రమము, శికింద్రాబాదు.

13-6-16 Devar's Divine Healing Elysium; Secundrabad, DECCAN.

చాల శ్రేష్ఠమైన ముక్కుపొడి.

పలము 1-కి రూ. 0-1-8, వీశె 1-కి 3-0-0

సుగంధ ముక్కుపొడి

బుడ్డి 1-కి 0-4-0 డజన్ 1-కి రూ 2-0-0

కే. పొన్నురంగ మొదలియారు,

ముక్కుపొడి వ్యాపారులు,

పోస్టుబాక్సు నెం. 175, మద్రాసు.

ప్రతిదినమును ముఖ్యముగ వుపయోగకరమైనది

వైద్యవిద్య

దీనియందు మొదటగ వైద్యబోధనలు నిండియున్నవి. 144 పుటలుగల పుస్తకము. మీ యింటివద్ద ఏ కర్చులులేక పోస్టేజి ఖర్చులు కూడ లేక మీకు యిప్పించేటట్లు వుంటే తీసికోనుటకు నిష్టములేదా? నేడే ఒక పుస్తకమునకు వ్రాయుము.

133 రాజవైద్య నారాయణజీ కేశవజీ,

20, వైశాఖబజారురోడ్డు, మదర్సాసు.

Magic Cure! Marvellus effect!!

Lions Asiatic Balm. Price 1/2 Ounce Rs. 0—8—0


Iron tonic pills - - - „1 bottle of 48 pills 2—0—0

Anti Malarial Drops Price 6 Doses 0—8—0

Descriptive Catalogue free on application

ALLBUTT & Co.,

CHEMISTS BROADWAY MADRAS.



అతిపుష్టకాలమునకు తగిన ఔషధాపనివారణి యేది?

మన చంద్రనాది తయిలము

ఈతైలమును వారమునకు రెండు తడవలు ప్రాతఃకాలములో శాచముకొని స్నానముచేసినయెడల పిత్తవీడు దిగును. కన్నునుంటలు, కపాలవుష్ణం, ఒంటితలనొప్పి, తలలోతుగుడు పెంట్రుకలు రాలుట, శమనమవుతున్నవి. తీక్షణమైన బుద్ధి కలుగును. క్రయము డబ్బా 1-కి రూ 2—0—0

ఇదిగాక మాతద్ద నువాసన చక్కపొడియు నువాసన నూనెయు, గొబ్బిటితువులు, మంచి స్నానపొడి, కేశాంగము చందనకటభద్రదము, అరగజా, కేసరిభద్రదము, భద్రము, జవ్వాది, అంబరు, మొదలైన వస్తువులు దొరకును. క్యాటలాగు కావలసినవారె వ్రాయవలెను. కే. ఆర్. వి. అండు కో,

455 సువాసన వ్యాపారము, కుంభకోణము.

K. R. V. & Co. PERFUMERS, KUMBAKONAM.

క్రొత్తపుస్తకములు (206

భక్తవిజయము:—కాలుగు భాగములు రు. 8-0-0

శ్రీ గీతగోవిందము లేక అష్టపది:—శ్రీ జయదేవ కవి ప్రణీతము తాత్పర్య సహితము రు. 0-8-0

(భక్తవిజయముతో కొనువారికి గీతగోవిందము 0-4-0)

శ్రీ త్యాగరాయ కృతులు:—పెద్ద అక్షరములు కొండవలపూర్వ 600 కీర్తనములున్నవి. కీర్తనాలలో పోలా తో జాతి చిహ్నములున్న ఎలది కాలికో బైండు రు 1-8-0

శ్రీ పాండురంగ కీర్తనలు రు. 0-8-0

బాలురకు తగిన గ్రంథములు.

సిందుబాదు: ఇదియొక చక్కని నవల రు. 0-4-0

Rama or the Ideal King రామాయణ సార సంగ్రహము రు. 0-2-0

(Approved by the Text Book Committee)

విలాసము:—ఎమ్. ఆది అండుకంపెని.

286. ఎస్ప్లనేడ్ (అప్పాబిల్డింగ్స్) మదరాసు.

180 పుటల పుస్తకము ఉచితము

ఆరోగ్యమును కాపాడుకొనుటకు పొందుట స్వాభావికమైన కొన్ని విషయములు అనుసరించుటవలనే కల్గియున్నది. ఈ ఉత్తమమైన పుస్తకము ఆరోగ్యమార్గమును సులభంగా జేసి, కేరీరుసౌష్ఠవము దృఢగాత్రమును ఆయుర్వృద్ధిని ఇచ్చును. ఈ పుస్తకము ఇనాముగా నీయబడును. పోస్టు చార్జీయు మేమే భరించి పంపెదము. కొంటికి వ్రాయుము.

219 వైద్యశాస్త్రి మనోశంకర్ గోవిందజీ,

ఆరంకనిగ్రహ ఔషధాలయం. 157, బ్రాడ్వే, మదరాసు.

దయయుంచి యిటు చూడుడు

1. నిత్యకర్మాభ్యాసకము— సవ్యాఖ్యాంధ్రీకరించియోగము. ఇందు స్నానసంధ్యావందనాది 80 విషయములుగలవు. 0-8-0
2. ,, రెండవభాగము సంస్కృతాంధ్రీభాష్య సమన్వితం. 0-8-0
3. ప్రశ్నోత్తర రత్నమాల— ,, 0-6-0
4. యోగవాసిష్ఠ రత్నములు—ఆంధ్రీతాత్పర్యము. 0-8-0
5. పూర్ణయోగ ప్రదీపిక—టీకా తాత్పర్యసహితము 3-0-0
6. యోగపాతం జలము- ఆంధ్రీతాత్పర్యవివరణము. 0-0-0
7. రాజయోగరత్నాకరము ,, 0-0-0
8. అభినవవైద్యశాస్త్రము-లోట్టివైద్యము. వచనము. 3-8-0
9 మంత్రసిద్ధి విద్య ,, 8-8-0
10. రోగారోగ్య వివేకరము ,, 0-6-0
11. ఆబ్దికతంత్రీము— సవ్యాఖ్యాంధ్రీకరియోగము 0-0-0
12. తీర్థశ్రాద్ధ మహాలయప్రకరణము— ,, 0-8-0
13. భక్తవిజయము-వచనము, సభాగమములు 3-0-0

కలయజూచుటకు:—మానేజరు స్వధర్మప్రకాశని, 407 గుంటూరు, ఆని వ్రాయవలెను.

ప్రపంచచరిత్ర

మూడవసంచిక వెలువడినది.

గ్రంథకర్త:—గా. హరినరోత్తమరావు, ఎం. ఏ.

శైలిసులభము. కథలు చదివినట్లు చదువుకొనవచ్చును. బహుప్రాచీనకాలమునుండి లోకములోని అన్నిదేశములలో జరిగిన సంగతులిందు వ్రాయబడును. చందావద్ధతి అరుపంచికలకు రు. 2-0-0 అంచెకూలి లేదు. ప్రతేరుసుము లేదు. సిద్ధమయిన పంచికలు వి. పి. గా పంపుదుము.

కలయజూడుడు:— ప్రపంచచరిత్రాకార్యాలయము, (27) 14వ, కాటమీది, మదరాసు ఆని వ్రాయుడు.

తెలుగు ఆనందవాచక పుస్తకములు


మొదటితరగతినుండి శాలువగతరగతివఱకును మూయొద్ద సిద్ధముగానున్నవి. ఇవి ప్రసిద్ధి జెందిన పిఠాపురము హైస్కూల్ పర్యవేక్షకోపాధ్యాయులైన బ్రహ్మశ్రీ, కూచి నరసింహంతంగారు బి. యె; రాజశ్రీ. టి. గారి చేతను, పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి చేతను రచింపబడినవి. మఱియు మొదటి మూడు తరగతుల వాచక పుస్తకములను డైరెక్టరు గారు 1916 వ సం జూలై నెల 6 వ తేదిన పోర్టుసెంటు జార్జి గెజట్టులో పాఠశాలలయందు ప్రవేశపెట్టవచ్చునని అనుమతి యిచ్చియున్నారు. ఒక్కొక్క పుస్తకమందును మిక్కిలి సుందరములైన పాదాపటములను రంగుపటములను నున్నవి.

ఆనందవాచకపుస్తకము, మొదటితరగతి రూ 0-2-0
" రెండవతరగతి రూ 0-2-6
" మూడవతరగతి రూ 0-3-0
" నాల్గవతరగతి రూ 0-4-0

N.B:—ఎక్కువగాకొను బుక్ సెల్లర్లకు కమీషనీయబడును.

235 ఆర్. వెంకటేశ్వర అండుకో, ఆంధ్ర ముద్రాలయాధికారులు, మద్రాసు.

కుంకుమపువ్వు



స్వచ్ఛముగా నిర్మలముగ కుంకుమపువ్వు మాయద్ద దొరకును. కొనువారు సూర్యమార్కును గమనింపుడు. కరన్వాజెన్సు మొదలగునవి వ్రాయవలయును:—

ఆర్. నారాయణ అండు కంపెని. (53) 21, హామ్మండ్‌వీధి, బొంబాయి.

ఆంధ్రసర్వకళాశాల

విద్యాప్రవృత్తి

ఇది

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డి గారిచే వ్రాయబడినది

కెల 0-4-0] [పోస్టేజి ప్రత్యేకము

ఆంధ్రపత్రికా కార్యాలయము 7 కంబుశెట్టి వీధి, మదరాసు.

శ్రీమదాంధ్రబ్రహ్మాండ పురాణము

[పద్యకావ్యము.]

వ్యాసమహర్షి విరచితములగు పదునెనిమిది పురాణములలో నిదియొకటి. ప్రపంచమెట్లు పుట్టినది? కులభేదము లేల కలిగె? ఆచారవ్యవహారము లెట్లేర్పడినవి? ఈ మొదలగు విషయము లెన్నియో యిందు స్పష్టముగ వివరింపబడియున్నవి. గొప్పవారీగ్రంథమునై మంచియభిప్రాయము నిచ్చియున్నారు. శైలిమిగుల సులభము. 900 పుటలు కెల 4-0-0, అత్యుత్తమ ప్రతి 5-0-0. పోస్టుకర్చులు వేరు.

శ్రీమదాంధ్ర లలితోపాఖ్యానము

శైలి:-సులభము, మృదుమధురము, భావగర్భితము. 2000 పద్యములు కలవు. మంచికాగితములపై అచ్చు, కాలికో బైండు ధర రు. 1-8-0. పోస్టుఖర్చులు వేరు.

(4-12-14) జనమంచి శేషాద్రిశర్మ,

కొనుగుపండితులు. న్యూసనిపర్ హైకోర్టు. కడప

ఇదియే సమయము తోటలునాడుట! త్వరపడుడు!!

మన హిందూదేశమున నున్న నానాజాతి మామిడి అంట్లున్న, నారింజ, జామ, రేగు, నిమ్మ, కొబ్బరి మొదలగు ఫలవృక్షముల అంట్లున్ను, పూలజాతి చెట్లున్ను అమ్మకమునకు సిద్ధముగనున్నవి.

ప్రఖ్యాతి కెక్కిన టిప్పుసుల్తాను వనములనుండి మామిడిఅంట్లు తేబడినవి. మల్‌గోబా, దిల్‌ఫసందు, నూర్‌జహాన్, జహంగీర్, పీతర్, ఖాదర్, మొదలగు నూతనరకములు చౌకధరలో చిక్కును.

క్యాటలాగు ఉచితముగ పంపబడును.

ఆలస్యము చేయకుడు.

వి. పి. మాధవరావు అండు బ్రదర్సు, పాణ్యము, కర్నూలుజిల్లా.

గ్యాలీస్ మోటారు పాఠశాల

మోటారుబండ్లు నడుపుటకును, వాటిని కొనుటయందు మోసపోకుండ తగిలీడుదు నిచ్చుటకును మోటారుబండ్లు ఎట్లు నడుపవో యేయేభాగములు యేయేవిధమునబనిచేయునో అని చెప్పి కొంచెమైనను స్వల్పమూల్యమే యీ పాఠశాలలో, రయిలుగాడిబండి కొరవల్ల నేర్పించబడును. ఇది రెండు మాసములలో నేర్పించ బడును. వర్షాకాలమంటుచారిబద్ధమంచి వైదొన్ను దూపించి పంపబడును, బండ్లకు ఫీజు 40 రూపాయలు కట్టవలయును.

తరగతులు జూలై నెల 1వ తేది నుండి ప్రారంభమగును. క్లాసులో చేరదలచిన విద్యార్థులు జూన్ 81 వ తేదిలోగాని అంతకు ముందుగాని దరఖాస్తులు చేసికోవలయును. పాత కూరి విద్యార్థులు కోరినచో నివసించుటకు తావీయబడును. ఈ క్రింద నుదహరించువారికి వ్రాసికొనుడు.

(41) గ్యాలీ అండ్ కో, బ్రాడ్వే, మదరాసు.

Galley & Co., 149 Broadway, Madras.

FOR SALE.

విక్రయమునకు సిద్ధము.

1-ఒక అర్. వెల్బ్లో కోలైపు మల్టీటూబ్యులరు బోయలరు. దీనిలో ఎంజెను కండెన్సరును, ఎయిరు పంపును, వాటరు. ఎయిరు సూపరు వాటరును గూడనున్నది. బి. హెచ్. పి. డ్రాయింగు మినిమము 70 మాక్సిమమ్ 100 ర్పి. స్క్వాకగాల్సు ఫర్నేసు కూడ గలదు. 3 సంవత్సరములుమాత్రమే వాడుక చేయబడినది.

2-ఒక సిగెలు అండు కెంపు (హెంబర్సు) లైసుసిల్లు మనిషిసహాయము లేకుండ పని చేయును. మరసామగ్రులు పూర్తిగ గలవు.

దినమునకు 10 టన్నులు ఎన్. క్యూ. బియ్యము చేయును. ఎలివేటరులు, ఒక, డిస్కు, అండరు రన్నరు హల్లరు, ఒక భూన్యమును వేరుపరచు మర, 2 కోనులు, ఊకపంకాలు, ఎన్నోయింగు మెషీన్లు, చలానులు, మొదలగునవి పూర్తిగా గల ఇనుప గర్డరులమీద మోపుదల చేయబడినది. 3 సంవత్సరములు మాత్రమే వాడుక చేయబడినది.

వివరములు తెలియగోరువారి చిరునామాకు వ్రాయవలెను.

C. L. SAJUN & Co.,
Cornuc Bunder, BOMBAY.

ఇండియన్ బాంకి (లిమిటెడ్)

ఈ బ్యాంకి యొక్క ఎస్ప్లనేడ్ ఆఫీసు ఈనెల 3-వ తేది సోమవారము మొదలు (హైకోర్టున కెదురుగా) వై. ఎమ్. సి. ఏ. కట్టడములో ప్రారంభింపబడును.

కస్తూరి

విషజ్వరములకు, కలరాకు, నంజికి, బాలెంతరోగము మూల వాతములకు, చిన్నపిల్లల జబ్బులకు, పుష్టికి కస్తూరి యుపయోగమైన మందని పర్వత్ర తెలిసియున్నది. కాని కస్తూరి బంగారమున కన్న ప్రియముగుటచేతను, నకిలీ నమయము లండుబొరకుట దుస్తరము. మా డిపోయందవి కస్తూరియందితర శుద్ధార్థము లేవియును జేర్చబడవు. ఇంతవరకు మాతావునుండి కొనిన వారలకివిషయము తెలిసియున్నది. కొనినవారి గొకసారి పరీక్షించిననిజము తెలియగలదు. అట్లు చేయుటవలన కలితి కస్తూరిని గొని మోసపోరు తులం 1-కి రూ 80-0-0

ఆదిపచ్చకాన లేక జిన్ను

తులం 1 కి రూ. 8-4-0

గోరోజనము	తులం 1-కి	రూ	7-0-0
కుంకుమ పుష్పము	"	"	2-0-0
చినధన్నము	తులము 1-కి	రూ	0-10-0

మోహినీ తైలము

5 తులముల నూనె సీసా 1-కి వెల 0-12-0

ఇది మనోపరిశ్రమము జేయు విద్యార్థులు, ప్లీడర్లు, ఉద్యోగస్తులు మొదలగు వారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును.

తామరతైలము

డబ్బీ వెల 1-కి 0-4-0, 12-కి రూ. 2-10-0



మా తామరతైలము ఒక్కడబ్బీను వాలుగు అణాలకొని వాలు గైదు సారులు రాచినయెడల తామర నిర్మూలమగును. నయము కాని యెడల మా వాల్గుఅణాలు రిటిగి తీసికొన వచ్చును.

అమ్మకాంబనం డిపో 6, కంబుశెట్టివీధి, మదరాసు.

ఆంధ్రసాహిత్య పరిషత్తు.

ఆది చేయుచున్నపని

తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారిట్లు మాకేర వ్రాసియున్నారు:—

ఈపరిషత్తు ప్రారంభింపబడి 5 సంవత్సరములైనది. ఇంకను పెద్దపెద్ద లందరును సభ్యులుగ చేరియున్నారు. మంచి మంచి విరాళములు నొసంగియున్నారు పేరుగలవారందరును కార్యనిర్వాహకసభయందు సభ్యులుగా నున్నారు. ఏటేట నొక్కొక్కయూర పడ్రసోపేతముగ విందు లారగించుచున్నారు. బహుజనుల వినోదముల నానందింపజేయుచున్నారు. దానికి మూలకారకులగు జయంతి రామయ్యపంతులుగారి స్తోత్ర పాఠములు ఆయాసభలయందు గడుంగడు వినంబగుచున్నవి. ఇది యెల్లరకు తెల్లబయిన విషయమే.

ఇప్పుడు తనము చూడవలసినది. ఇదితెలుగుదేశమునకు చేయ సంకల్పించినదేమి? చేసినదేమి? అనుచితయము. వాఙ్మయ సుభివృద్ధి పరచి తదభివృద్ధికి కావలసిన పుస్తకముల నన్నిటిని కట్టుబట్టజేయుట దీని ముఖ్యమైన పని కదా? వాఙ్మయాభివృద్ధికి నది చేసినపు డాదమిత్తమని యింతవరకు చెప్పకొనుట కేమియును కనబడ్డది. నిఘంటునిర్మాణ మొకటి చేపట్టినది. ఆంధ్రనిఘంటువు నిర్మాణ మొకటి చేపట్టినది. ఆంధ్రసకల వలయాధిపనకు పితాపురము రాజాగారి ఆనుగ్రహాశ్రయమున నుపాదితమైనది. కొరతనంతా వారు ఇంతచేరి యున్న వారిపేరుల గాంభీర్యము నాలోచించియిదియొక కట్టుదిట్టమైన ప్రతిష్ఠాపరమని యొడనిఘంటునిర్మాణమునకు చేయదగిన సహాయమును చేయుదుమని వారు. ఈనిఘంటువేమయినది? ఇప్పుడిస్థితియుండున్నది? ఇంతవరకు కాకపోవుటకు కారణమేమి? మూడుసంవత్సరములై ధరము నడుపుచుండియు, ఇంతవరకు నిఘంటునిర్మాణమునని ప్రారంభము కాలేదన్నదియు సర్వజనవిదితమే. ఎట్లైనో తన్నిర్మాణకార్యమునకు కలయుచున్న సంఘమొకటి. జి. వెంకటరంగారావుగారి యాధిపత్యము క్రింద నేర్పడిన తరువాత నిప్పటికి రిమచ్చుపత్రికలును అచ్చువేసిపంపినది ఇది ఇప్పటికి జరిగినది. ఈయశక్తిత్వ కేమి కారణము? అంతఃచేరిన సభ్యుల వైముఖ్యము కారణమా? మరియొకటి యేదైన కలదా? వైముఖ్యమున్న నట్టిదియేల కలుగవలె? అను నంశములు విచారణీయములు. అనఙ్ఞ దేశహితైక పరులని పేరొందిన మన మహామహుల కీపనిపాటలయందుగల శ్రద్ధ యెంతటిదో అందునను ఆంధ్రభాషయండు సారికిగల గౌరవ మెట్టిదియో, ఆంధ్రభాష మాటాడుటలో వారిపాట్లెట్టిదియో, ఏటేట జరుగుమండల సభలు ఆంధ్రసభలు మున్నగువానికి పోయిచూచువారికి తెలియుటకు యంత్రము కాదు. అనియటుండును. మనము చేపట్టిన యీవిషయమున పనిచేయుసంస్థలకొద్దిగనో గొప్పగనో పని చేయువారైన పని పూనకుండుటకు కారణమేమి? పనిచేయుచుండుట లేదనిచెప్పుటకు పాత్యము గుంటూరనందలి సాంవత్సరికోత్సవమే పరిషత్తునకు మార్గము కార్యదర్శు లున్నారు. అందొకరైన రారైరి. కారణమేమో? సొంతపనులయొత్తిడియని చెప్పుదురు. మనమొక్కరిగ పనిచేయుచున్న వారికి దేశహితమే శ్రద్ధానముగనున్న వారికి, నిట్టి యత్యంతావశ్యక సమయముల యందైనను ఒక్కరోజు తెరపిచేసికొన చాలనంతటి యొత్తిడి మన్మధునకును ఒక్కసారియే కలిగినదని యనుకొన సాహసింప లేకున్నాము. దీనిపూర్వోత్తరమేమోకనుగొనబలము. ఈనిషయమునానపూర్వగ విమర్శించిచో నేమి చాలమంది మనస్సులకు నొప్పికలిగించినవాడనగుదునని యెరుంగుదును. కాలుగైదు సంవత్సరములనుండి నేనును ఒకసభ్యుడనుగా నేయుండి అందు జ్ఞానగుచుండు విషయములన్నియును కన్నులార చూచుచుంటిని. నేను నూరకుంటిని. ఎవ్వరైనను కేవలమును దేశసేవయే ప్రధానముగా పెట్టుకొనిన పెద్దలు నేడో రేపో కలుగజేసికొనక మానరు. విధ్యుక్తకార్యము జయగక యట్లెపోవదని తటస్థులగనుంటిని. అట్టిపనికి పూనికపెద్దవా రెవ్వరును నింతవరకును గనుపడకుండుటచే నాసాసించి యీ పనికి నేనీ పూనబలసివచ్చినది. ప్రతివిషయమునను మనకెంపులలో, మనకెందులకని కానున్నది కాకమానదని యూరకొనక తటస్థభావము హిందువుల నలమికొన్న వెనుభూతము. అదియె వారికభివృద్ధికి వేపుపుల్లగైన చీడ. నాటికి తొంబదితొమ్మిదిమంది యిట్టి వారైనప్పును, నిమ్నతుపాతముగ, ఖండితముగ చెప్పదలంచినవాడు ఆపనికి గడగినచో వారియందు జనులకు ద్వేషభావము కలుగుటయు నిర్లక్ష్యభావము గలకారణమయి, ప్రతిదానికి కజ్జాకు కాబడువ్యవుడు వారనియు, వానికయొకటి వారికి వచ్చుటయు సహజముకాని, పరిషత్తువంటి దేశహితైక సంస్థయొక్క విధ్యుక్తకార్యములు కట్టుబడిపోయి దేశమునకు నష్టము కలుగనున్నప్పుడు వాఙ్మయచరిత్రియందు పరిషత్కార్యనిర్వాహకుల కందరకు సామర్థ్యరాహిత్య మారోపింపబడనున్నప్పుడు ఆనందవాఙ్మయ ప్రపంచమునకును తదభిమానులకును తదభిమానులకును రానిచ్చుటకంటె దానిన్యాయముగా పొయిటయేమంచిదియని యెంచి యీవిమర్శకు గడంగితిని.

బమ్మెర పోతరాజు

II

జయంతి రామయ్యపంతులుగారు మాఘ ఫాల్గున మాసముల ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికయం డిట్లు వ్రాయుచున్నారు:—

రామభద్రునిచే వనఙ్ఞాతుండైన పిదప "మరలి కొన్ని దినంబులకు నేకశిలా నగరంబునకుం జనుదెంచి యంత గురుగృద్ధ బుధ బంధు జనాఙ్ఞాతుండవై" కృతికిఁ బూనితి నని పోతరాజు వ్రాసెను. కృతినిర్మాణ మేకశిలానగరమం దయిన దనుమాట ఈ వాదమునకు కంతకు మూలాధారముగా నున్నది. ఏకశిలానగర మన నేవియో నిర్ణయింపబలసి యున్నది. ఇది గ్రామనామముయొక్క సంస్కృతి రూపము గాని మూల నామము గాదు. "ఓరుగల్లు" "ఒంటిమిట్ట" యను నివి రెండును గూడ దేశ్యరూపము లని చెప్పవచ్చును, గాని కొన్ని కారణములచే నేకశిలానగర శబ్దవాచ్య మగుపట్టణము ఓరుగల్లేయని నిర్ణయింపబలసి యున్నది. ఆకారణములెవ్వియనిన:— ఒంటిమిట్ట యనఁగా నొంటిగా నుండు గుట్ట (చిన్నకొండ) యని యర్థము. ఓరుగల్లు, ఒరుగల్లు శబ్దవికారము. ఒరుగల్లనఁగా, గన్నడమున నొక్కరాయి యని యర్థము. కాకతీయ రాజ్యాభివృద్ధికి పూర్వ మీదేశము పశ్చిమచాళుక్యుల పాలనములోఁ జేరియుండి కన్నడభాష యచ్చటఁ బ్రబలముగా నుండెను. ఆకాలమందుఁ బుట్టిన కన్నడకవ్యకావ్య మొక్కటి యిప్పటికిని మానుకొండకోటలోని పద్మాక్షి యాలయమున కెదుటఁ బడియున్నది. ఆకాలమం దీపట్టణము పుట్టి యుండుటచే దాని కీకన్నడనామము గలిగెను. ఒరుగల్లు, ఏకశిల యనునీ రెండుశబ్దముల కర్థమునం దించుకైన భేదము లేదు. ఏకశిలయను, ఒంటిమిట్టయను భేదమధికముగా నున్నది. ఇంతియకాక, యేకశిల యఁనఁగా నఖండశిల యని యర్థము. ఒరుగల్లనఁగా నిదియే యర్థము. ఓరుగంటికోట నట్టనడుమ బొడ్డురాతివలె నఖండశిలా పూపమున నొకటిన్నకొండ యున్నది. దానివై భాగుదేవాలయ మొక్కటి గలదు. ఈరాతినిబట్టియే పట్టణమున కాపేరు వచ్చియుండు నని చూచినవారికిఁ దోపకమానదు.

ఇంతియగాక, పోతనకుఁ బూర్వము పుట్టినప్రతాపరుద్రీయాదిగ్రంథములందును, గొన్నిశాసనములందును, ఏకశిలానగర మనునుసంజ్ఞ యోరుగంటికి రూఢమై యున్నది. ఒంటిమిట్ట కానఁజాల పూర్వ మున్నట్లు తోఁపదు. మఱియును, నగరశబ్దము పెద్దపట్టణమునకుఁ జెల్లును గాని యొంటిమిట్టరంటి చిన్న యూరికి వర్తింపదు. ఈ కారణములబట్టి యేకశిలానగర మన నోరుగల్లనియే తోఁచియున్నది.

భోగినీదండకమును పోతరాజు రావు సర్వజ్ఞసింగమనేని యంపుపుత్రికత్తెయద్దేశించిరచించెనని కోకలంకా వాదుకలది. ఈదండకము పోతరాజుకృతమనుమాట సత్యమయ్యెనేని యది కూడ నోరుగల్లువాదమునకే రూఢకరించుననియభిప్రాయము. "నూరభిరామకంకేచరిత్ర" మనుగ్రంథమందును "వెఱగోటివారి వంశచరిత్ర" మనుగ్రంథమందును, బ్రహ్మశ్రీ వెల్లాల సదాశివ శాస్త్రులుగారే యిట్లు వ్రాయుచున్నారు. రీరావువారి చరిత్రము విపులముగా జ్ఞప్తించి భోగినీదండకమునకు సంబంధించిన సర్వజ్ఞసింగభూపతి రావు వంశమునుగూర్చి బహిశ్రుతతరులువారిలో జ్యేష్ఠుఁడు డవయ్య, వాఁడు 1458 వ క్రైస్తవాబ్దమాఘశుక్లపక్షమున గర్ణాట ప్రౌఢదేవరాయల కాలమునలో జీవించియుండె ననియు నిర్ణయించి.

ఈకాలమందు రావుగారు గోలకొండజిల్లాలో నల్లగొండ, రాచకొండ, ఓరుగల్లు, ఈప్రాంతములందే రాజ్యము చేయుచుండినట్లు కనబడుచున్నది. ఈవిషయమున సదాశివ శాస్త్రులుగారే యిట్లు వ్రాయుచున్నారు. 7వ తరమువారిని గూర్చి వ్రాయుచు "వీరిలోఁ బెనసింగమ రావుఁడు, ధర్మాత్మాయండు, తమకు ధానరాజధాని యగురాచకొండలోనికొంచిం చి భువనగిరి, ఓరుగల్లు, నల్లగొండ, ఆముదగల్లు, రేచెర్ల మొదలుగాఁ దనతండ్రిగారి దినంబులలోఁ నుండిన వింధ్య శ్రీశైల మధ్యనుండలము సేలయుండిన వారు" అని వ్రాసినారు. 8వ తరమును గుఱించి వ్రాయుచు "కాఁబట్టి యీమెనిమిదవ తరమంలో వా రంధదేశమిమ్మడిగా ప్రకాశించుచున్న వారై యానెగొండిరాజుల బళేవంతులై దేవరకొండ, నల్లగొండ, యేకశిలానగరము మొదలుగాఁ గల తమ పితృపితామహాదిపరిపాలితం బగుదేశమునఁ తయాఁ బాలించినవా" రని వ్రాసినారు. 9వ తరము వారిని గూర్చి యిట్లు వ్రాసిరి. "ఈ లింగనునాయఁడు, ధర్మానాయఁడు, అనపోతానాయఁడు, తమ పితృదులచే నేలఁబడిన యాబద్దేశమును నేలుచుండుటయేకాఁ ప్రక్రమార్జితములగురాజమహేంద్ర ప్రాంతిదేశకుములనేలినాము" ఈ చివరమాటకుఁ బ్రమాణము లేమియుఁ జూపక "ఇటమీ యయు వారివారిచరితములు చదివిన విశదమగు" అని పిరమించి రి. 10 వ తరమువాఁడైన సర్వజ్ఞసింగమనాయనిగూర్చి వ్రా యుచు "మరియును వాతంసు బమ్మెర పోతనామాత్యునిచే భో గినీదండకము కృతి నొందుటఁబట్టి బమ్మెర పోతనామాత్య శ్రీకాళ్థాది కవులకాలములోఁ దమపితార్జిత మగురాజ మహేంద్రపుర రాజధానిలో వసించి రాజ్యము చేయుచుండిన వాఁడు" అని వ్రాసినారు. సర్వజ్ఞసింగమనాయఁడు రాజమ హేంద్రపురమున నివసించెనని చెప్పుట కాధారము "బమ్మెర పోతనామాత్యునిచే భోగినీదండకము కృతినొందుట" తప్పనిచే నీయాధారము లేదు. పోతరాజొంటిమిట్టనివాసియనుకొనినదానికిని కాధారము కానిచో వ్రాసెనని యూహింపఁబడుచున్నది. ఇక్కాధారరహితమగు నీవ్రాత పోతరాజొంటి మిట్టవాసి యనుట కాధారము కాదేరము. 11,12 వ తరములవారలకూడ నోరుగల్లు ప్రాంతమున రాజ్యముచేసినట్లు సదాశివశాస్త్రులుగారి గ్రంథములవలననే తనుపట్టుచున్నది. భోగినీదండకము పోతరాజు కృతియే యైన కృతిపతి యెవరుగంటి ప్రాంతమువాడైయుండినచో పోతరాజుకూడ నాప్రాంతము వాడేయై యుండునని యూహింపఁబడుట యసమంజసము కాదు. పోతరాజొంటిమిట్టవాడైనను శ్రీనాథునివలెనే యెరుగఁబడిన బోయి సర్వజ్ఞసింగమునేఁ జూచియుండకూడదా యనియొంటి మిట్టవాదులనవచ్చును. అదియును సమంజసమే కాని, శ్రీనాథుని వలెఁ బోతరాజు బహుదేశద్రష్టయని కాని, యనేకరాజుల సాక్షియుండినట్లుగాని ప్రకరణములు గానరావు. జనశ్రుతియును లేదు. ఇట్టిగ యాధారములు లేనప్పుడు కృతికర్తయు కృతి పతియు నేకదేశస్థులేమని యూహింపఁబడుట యుక్తము.

ఒంటిమిట్టలో నొకానొక పాలమునకు బమ్మెర పోత రాజుగారి పాలమన వాడుక గలదనియు, కోదండరామస్వామి యాలయములో నొకచోటుచూపి యుచ్చటనేకాఁబోలు పోత రాజు భాగవతమును వ్రాసెనని యాగ్రామస్థులు చెప్పుదు రని యు నేను విన్నవాఁడను. పోతరాజు బమ్మెరనివాసియని బమ్మెరయందును భూమిసమంపన్న గ్రామములందును వాడుక కలదు. ఈ బమ్మెరగ్రామము పెల్లుట్లవారను గోలకొండ పేపా రులకు మొఖాసాగాఁ జెల్లుచుండెడిది. ఈ పెల్లుట్లవారిది కాండిన్యగోత్రము, ఆపస్తంబసూత్రము. ఈవంశములోఁ జిట్ట చివరవాఁడు పెల్లుట్ల నరసింహారావుగారు. ఆయన గత వికారి సంవత్సరమందు కృద్ధదశలోఁ గతించెను. ప్రస్తుత మాయన దౌ హిత్రుఁడగు వేంకటపాపయ్యగారు గ్రామమునఁ గధికారిగా నున్నారు. నరసింహారావుగారు పోతరాజు తమ వంశమునకు మూలపురుషుఁడని చెప్పుచుండిరట్లును, ఆమాటయే యాప్రాం తమందలి జనులు విశ్వసించుచున్నట్లును వెలియుచున్నది. ఇంతియకాక, బమ్మెరలోఁ బోతరాజు నొకశిలానగ్రహ మున్నదనఁట. పోతనామాత్యునకుఁ బ్రతిబింబముగా నది చెక్కఁ బడినదని యాగ్రామమువా రందురు. ఈ దేవతమబట్టియే కవి కాలమును కలిగిన దనుట యొక్కవ యుక్తముగా నుండును. ఎట్లయిన నేమి, కవికిని శిలావిగ్రహమునకును సంబంధము సిద్ధమగుట. బమ్మెరపాంతమందలి జనులు పోతరాజు తమ వంశమునకు మూలపురుషుఁడని చెప్పుచుండిన

నూజీవీడు ట్రస్టు కేసు

జాయంటు మేజస్ట్రేటు ఎదుట.

(మా ప్రత్యేకవిలేఖకుని వద్దనుండి)

బెజవాడ జూలై 7 — నిన్న, నేడుకూడ ఫిర్యాదు పక్షమున ఆసోబరనుగారు తిరిగి వాదించిరి. వారివాదము నేటి సాయంకాలముతో ముగిసినది. రేపు ముద్దాయి న్యాయవాది ఆనరబిలు రిచ్మండుగారు వాదమును ప్రారంభించెదరు.

నిన్న 11-45నిమిషములకు ఆసోబరనుగారుతమవాదమును తిరుగపారంభించి ఇట్లు తెలియజేసిరి:—ట్రస్టు సామ్మును మల్లిభాట్లవరావుగారికి అప్పు ఇచ్చినట్లు చూపించి దాంతో రెడ్డిగూడెము కొన్న బాకీ ముద్దయి తీర్చివేసెను. ముద్దాయి గద్దె చాలసామ్ము సంపర యుండి అప్పునీయకకీగినట్లయిన తొందర చేయుచున్న శంకరరావుగారి బాకీ తీర్చడా? మల్లిభాట్లవరావు గారికి తక్కువవడ్డికి అప్పిచ్చుట యసంభవము. అప్పిచ్చుటలో ముద్దాయికి నుద్దేశ్యము లేకపోలేదు.

స్వాతకమతము భూములను మల్లిభాట్లవరావు గారికి సంతత్సరమునకు 1000 రూపాయలు చక్తాఇచ్చేవరకుతో 11 పంగరములకు కవులిచ్చిరి. కవులుపాట్టును కెటనే తాకట్టుపెట్టుకొని 94 వేలు అప్పిచ్చిరి. అప్పిచ్చిన సామ్మును 10 సంగల వరకుతిరుగ ఇవ్వవలసినదివరకులేదు. 11 వ సం॥ములో మల్లిభాట్లవరావు గారికి భూములపై ఒక్కసంవత్సరము కవులుహక్కు ఉన్నప్పుడు 94 వేలు చెల్లించవలసిన గడువు ఏర్పడ్డాకనే. 1000 రూపాయలు ఆదాయము వచ్చేవరకు త్సరము కవులు హక్కు హామీమీద 94 వేలు అప్పిచ్చినట్లు తేలుచున్నది. ఇట్టిహామీవలన ప్రయోజనమేమి?

ఆభూములను వ్యవసాయము చేయుటయిష్టము జిరాయితీ హక్కును తొలగించుటకును ఒకవేళ మల్లిభాట్లవరావు గారు తనమాటవినకుండ పోవునెడల అయినకుకళంగ బోవు భూమిమీద హక్కుకు సమానమైన తాకట్టుసామ్మే ఈకు వచ్చేలాగును మల్లిభాట్లవరావుగారికి సంకల్పిరాస్తికదని ధృమయితెరులకు కలుగుటకును లాలాచీదస్తావేజులు వ్రాయబడినవేకాని వాస్తవముగ మల్లిభాట్లవరావు గారికి సామ్మియ్యబడలేదు. ఈవిధముగ నేలతుగాల అప్పకూడ అబద్ధముగ కనబడుచున్నది. కవుళ్లనిచ్చుట, వానిని తాకట్టుపెట్టించుకొనుట, తాకట్టుసామ్మును సబుడిజస్ట్రారుగారి ఎదుట మల్లిభాట్లవరావు గారి చేతులలో నుంచుట, వ్యవహారకాండ అంతయు చక్కగా జరుగబడెను, కాని వెంటనే సామ్ము ముద్దాయి బోషాణములోకి చేరినది. 2, 3, తేదీలలో బందరులోనుండి ముద్దాయి శంకరరావుగారి పేర బ్యాంకుహాద హుండి వ్రాసినప్పుడు బెజవాడకు రాలేనను నుద్దేశము ముద్దాయికిలేదు 27-2-15 వ తేదీని ముద్దాయి బందరులో నుండెను. మూడ్రాయి ఆ తేదీకి పూర్వమే బందరునకు వెళ్లియుండెను. 24-2-15వ తేదీని బందరుకు రానుపాను పత్రిక తరువాతి రయిలు టిక్కెట్టు కొన్న ఖచ్చితముగా ముద్దాయి స్వంత చిత్తాలో నున్నది. 4-3-15వ తేదీని బందరు నుండి వచ్చినట్లు లెక్కలో నున్నది. 24-2-15 మొదలు 4-3-15 వరకు బందరుకు రయిలు చార్జీలు ఖర్చు వెట్టినటుల చిత్తాలో లేదు. నేమనలు బ్యాంకులోని డబ్బు ముద్దాయికి 5-2-15వ తేదీని వచ్చే గడువు కలదు. ఆరోజువరకు శంకరరావుగారికి 10కి రూ. 8॥ వంతున వడ్డీ యిచ్చేలాగునను ఆరోజున ఇవ్వకుండిన, రూ. 9॥ చొప్పున వడ్డీయిచ్చేలాగు నను మరుత ఏర్పరచుకొనబడినది. దీనినిబట్టి నేమనలు బ్యాంకులోనుండి డబ్బు వచ్చును. దానిని ఇచ్చెదనని శంకరరావు గారితో చెప్పిన మాటను వడ్డీమరుత నిరూపించుచున్నది.

ట్రస్టుసామ్మును అప్పిచ్చినట్లు చూపుటయందు ముద్దాయికి ముద్దేశముకలదు. అప్పిచ్చిన సామ్మును తిరుగ ట్రస్టు సామ్ములో చేసిను నేరము స్థాపితమయినది. ట్రస్టుసామ్మును అప్పిచ్చుటలను ముద్దాయికి స్వలాభము కలిగినది.

చిత్తాలలో పద్దులు కనిపించెను కానిసామ్మి కనుపించకపోదా! దానిని బట్టి మనము ఊహామీద దర్యాప్తియోగము కనిపెట్టవలయును. కేసు తెమ్చుటకు మల్లిభాట్లవరావు గారు అప్పటి తీర్చియుండలేదు. 1915 సంవత్సరము ఫిబ్రవరి లో తీసికొని కేసు తెచ్చిన తరువాత తిరిగియిచ్చినాడు. ఒక రిలతోజులు గడువు నియ్యవలయుని కోరిన మల్లిభాట్లవరావుగారు సామ్మును గడువులేకుండగనే కేసుచేసిన తరువాత తిరుగ నిచ్చినాడు.

ముద్దాయికి డబ్బు చాల అవసరముగ నుండెను. నర్సారావుపేట వాణిగారికి నూటికి రు 6-8ల వంతున వడ్డీకివడ్డీయిచ్చుచుండెను. శంకరరావుగారి బాకీ 5-2-15 తేదీని ఇయ్యవలసియుండెను. ఆ తేదీ పోయినయెడల రు 9 లవడ్డి చెల్లించవలసివచ్చును. అప్పుడు ట్రస్టుసామ్మును మల్లిభాట్లవరావుగారి పేర రు 5 లవడ్డీకి అప్పు తీసికొనెను. వడ్డీలో ముద్దయికి లాభము రాలేదా? మొట్టమొదటనుండి ట్రస్టుసామ్మును తిరుగ ముద్దయి యియ్యవలయుననియుద్దేశమున్నను దీనివలన తనకు లాభము కల్గునందున ముద్దయి వేరుమను చేసినట్లసు మన్నది. పోనీయు గవర్న్మెంటుపత్రములు అందెనుగదా! వానిని తాకట్టుపెట్టి అప్పు తెచ్చుకొనలేడా యని యుంచుకోమో? 25 వేలు అప్పు పుచ్చుకొని 82వేల పత్రములను బ్యాంకులో తాకట్టు ఉంచినాడు. రెడ్డిగూడెముబాకి 95 వేలు చెల్లించుటకు 1,29000 పత్రములను తాకట్టు ఉంచవలసియుండును. వైగా పత్రములనీదవడ్డీకి రూపాయలు మాత్రమే. బ్యాంకులో 5 రూపాయలవంతున వడ్డి చెల్లించవలసియుండెను. వడ్డీలో లాభము గిట్టేది కనుకనుకూ ట్రస్టుసామ్ము ఆక్కర్రగడపినది. బ్యాంకులో అప్పుచేయవలసిన బాధ తప్పినది. ముద్దాయి ట్రస్టుసామ్మును వినియోగించుటవలన నీలాభములు కలిగినవి. ముద్దాయి దీనిని కప్పి పుచ్చుటకు లేపోని దస్తావేజులు నన్నిటిని సృష్టించినాడు. తాను చేయుచున్నది తప్పని ముద్దయికి తెలియును. వీనిబట్టి ముద్దయిదుర్బుద్ధి స్పష్టపడుచున్నది. ట్రస్టుసామ్మును స్వంతమునకు నుపయోగించుకొనుట ముద్దయికి మామూలై పోయినది.

లెక్కలలోకూడ తప్పులు చాలగలవు. బ్యాంకుఫిక్సిడు డిపాజిటులో నున్నట్లు ట్రస్టుచిత్తాలలో వ్రాయబడియుండును. అనుమతముగ బ్యాంకులో నుండిసామ్మును ముద్దాయి తీసికొన్నటుల బ్యాంకులెక్కలలో కనిపించును. గుమస్తా పాటని యానుకొంటిమా ముద్దయి కలెక్టరుకున్నియు నుత్తరములందకూడ బ్యాంకులో సామ్మున్నదని వ్రాసినియున్నాడు చిత్తాలలో వ్రాసినదానికిని బ్యాంకులో లెక్కలకును పరస్పర భేదమున్నదని ఇంత తెలివిగల ట్రస్టీకి తెలియకుండునా? సామ్మును తాను ఉపయోగించుకొను మన్నాడు. ఎవరికో ఆ సమయామున అప్పిచ్చితినని యనుమన్నాడు. అసంగతిని చిత్తాలలో ఎంతలకు వ్రాయలేదు. ట్రస్టులెక్కలలో రహస్యమేమి? ట్రస్టీ చనిపోవు వనుకొందము. అప్పు డాసామ్మ గతి యేమి కావలసినది? సరిగ లెక్కలను వ్రాయుట ట్రస్టీవిధి. బ్యాంకులో నున్నట్లు చిత్తాలలో వ్రాయబడినసామ్మి బ్యాంకులో లేకపోవుట యనేక సారులు జరిగినది.

మ్యూలుకట్టడములకై 20 వేలు ముద్దయివద్ద నుండగ పనిప్రారంభించుటకు సామ్మిచ్చాడనియు మిగిలిన 10 వేలుకూడ యిచ్చినాని పని పారంభించుటకు వీలు పడలేదనియు ముద్దయి కలెక్టరుకు వ్రాసెను. అప్పుడు 20 వేలు ఏమైనదని కలెక్టరడుగగా దానిని వడ్డీకి వేసితినని ముద్దయి వ్రాసెను. నిశ్చయముగ ఆసామ్మి ముద్దయి చేతులలో నున్నది. కాని బ్యాంకులో లేదు.

ఆసామ్మి బ్యాంకులో లేనికాలమున "అలాయిదా" గా వడ్డీకిచ్చిన బాబతు "క్రింద వడ్డీరు 20 జమ కట్టబడియున్నది. ఎవరికి అప్పిచ్చినో వారిపేరులేదు. ముద్దయి దీనిని వినియోగించుకొని యుండెనని మన మూహించవలసియున్నది. ట్రస్టు గుమస్తాలకు లెక్కలను సరిగ వ్రాయరులసిరదని, ఉత్తరు విచ్చినట్లు చూపుటకై ముద్దయి రెండు కాగితములను దాఖలు చేసినాడు. ఆయాతేదుల వాకాగితములను వ్రాసినాడో లేదో ఎవరికిని తెలియదు. వానిని ఎప్పుడు కోర్టులో దాఖలుచేసినదియుకూడ తెలియదు. వానిని ఎప్పుడైనను వ్రాయుటకు వరకాలేదుకదు. ఉత్తరులలో కొన్ని తుమ్ముకుంకూడ్గలవు. చిత్తాలలోకూడ అంకెలు కొట్టివేసి కొత్త అంకెలు వేయబడినవి. నూడికలు కొట్టివేయబడినవి. సిరా ఒకటిగానే కనిపించుచున్నది ఒకరోజునసే వ్రాసినట్లుకూడ కనుపించుచున్నది.

మ్యూలుసామ్మి 1911 సంవత్సరములో ముద్దయికి వచ్చెను. 1913 సంవత్సరముపరవ నున్నము కొనుచుండెను. నున్నము కొనుటకు రెండుసంవత్సరములు పట్టెను. నున్నము 1910 లోనే కొనబడినది. అప్పటివరకు నున్నము ఉన్నదో లేదో యెవరికిని తెలియదు. నున్నమును ముద్దయి స్వంత ఇల్లు కట్టుకొనుటకై యుపయోగించుకొనినాడు.

మ్యూలుకట్టడములకు వినియోగములో స్థలము మున్నగు మాటలను గురించి ఆలోచుటకై కాలావ్యవధియైన నైయుండవచ్చును కాని వీటిలో వినియోగములో నట్టియాలోచన యేమియు లేదు. స్థలము బెజవాడలో నున్నది. 1910 లో చేతిలోనికి నగదువచ్చినను నీరోజువరకు దానిని కట్టలేదు. అసామ్మికూడ ముద్దాయి వినియోగించుకొనినాడు. చెల్లెలు మహాలక్ష్మమ్మగారి పేర పెట్టిన రూపాయలవడ్డితో 5000 అప్పుపుచ్చుకొనినాడు. ఇందులకైన వడ్డీముద్దాయి చిత్తాలలో ఖర్చువ్రాయబడినది.

5 వేలకు చెల్లెలు పేరపెట్టినైనను అప్పుతీసికొనెనుగాని తితిమ్మా 19 వేలు, 20 వేలు ఎవరులేకుండగనే ముద్దయి వినియోగించుకొనినాడు.

లిచ్మండుగారు:—దీని సంతను పారంభమునుండి చెప్పియుండిన యెడలనేకు కాస్తను పరీక్ష చేసియుండెడివాడను.

16-9-14 తేదిని ముద్దయి స్వాతంత్రిచాలలో డబ్బులేక ట్రస్టు సామ్మిలోనుంచి నూరు రూపాయలు వాడుకొనినట్లు స్పష్టముగ ఉన్నది చిత్తాలలో వ్రాయబడినది. తిరిగి సామ్మును 11-10-14 తేదిని జమ ఇచ్చినాడుకాని వడ్డిజమ కట్టలేదు.

1914 లో మల్లిభాట్లవరావుగారికి ఇచ్చిన లక్ష రూపాయల అప్పుకూడ 1915 లో ఇచ్చిన 94 వేలు అప్పునుటిదే. 94 వేలు ఇచ్చేరోజులలోనే లక్షకూడ ఇచ్చే గడువు యేర్పరుచుకొనబడినది. లక్ష రూపాయలు అప్పు అనుచుమ ముద్దయి పేర మల్లిభాట్లవరావుగారు వ్రాసిన జాబు తమాషాగనున్నది. లక్ష రూపాయలను మరుచటిరోజుననే ఇవ్వవలసిన దని యనుకొనుచున్నాడు. ఆరోజున తాను చేయవలసిన పనిని పారంభించుచురని వ్రాసినాడు. తన జీవకము యేలాగున జరుగునో తోచకుండ నున్నదని మల్లిభాట్లవరావుగారు వ్రాసినాడు. జీవనము విషయమై ఆకురకపడు చున్న వానికి కావలసినంత ఆస్తికలదని ముద్దయి యనుమన్నాడు. లక్షరూపాయల అప్పు ఇచ్చునప్పుకు ముద్దయివద్ద 12 వేలకంటె ఎక్కువ సామ్మును 1906 లో నున్న లక్ష రూపాయలు నానాటికి తగ్గి 1914 లో 12 వేలకు దిగినది. లక్ష రూపాయలను అప్పు ఇచ్చినటుల సబుడిజస్ట్రారు ఎదుట మాపుటకై ట్రస్టీ సామ్మును వినియోగించినాడు. తక్కువపడిన సామ్మును బ్యాంకులో అప్పుతెచ్చినాడు. చివరైన తోడనే ఎక్కడి సామ్మును అక్కడ పర్చినాడు. ఇంచులకై ట్రస్టుతాలూకు 49 వేలను బ్యాంకులోనుంచి ఒకవిధ్యాయము పుచ్చుకొన్నాడు.

మల్లిభాట్లవరావు గారికి లక్షరూపాయల అప్పు ఇచ్చిన రోజుననే వారిబుద్ధులకు బుడికి ముద్దయి ఖర్చుచెట్టినట్లు ముద్దయి లెక్కలలో వ్రాయబడియున్నది. ఒకలక్షను అప్పుతీసికొని తనవద్ద సామ్మును ఉంచుకొన్నవానికి గుడ్డలఖర్చులు సామ్ములేకపోయెను. దస్తావేజులన్నిరూ నూరక వ్రాయబడెనుగాని ముద్దయి నిజముగ అప్పునిచ్చి యుండలేదు.

ముద్దయి కలెక్టరుకు పంపిన Consolidated statement లోని అంకెలను డైరక్టరుకు పంపిన లెక్కలలోని అంకెలకును చిత్తాలలోని అంకెలను, పరస్పర విరోధము కనిపించుచున్నది. కూడికలలోను ఖర్చువద్దులలోను జమవద్దులలోను కూడ భేదము కనిపించుచున్నది.

మ్యూలుసామ్మును నూజీవీడుగా కట్టుటకు 1913 లోనే నిశ్చయించబడినది. ఆయూహలోనే స్థలము నుద్దేశించబడినది. ఆస్థలములోనే పూజాదికాయి చేయబడినది. అచట మ్యూలు కట్టుటకే కీర్తిశేషులైన రాజారంగయ్య అప్పారావుగారు 80 వేలు ట్రస్టులోనుండి యిచ్చినారు. దీని విషయమై ఇంతఅలస్యముచేయుటకు కారణమేలేదు. ఇట్లుజరిపి సామ్మును తాను వినియోగించుకొనవలయుననే దురుద్దేశము ముద్దయికిలేదు. 20 వేలు చేతులలోనుండగా అధికాలక ఇంకాడబ్బు కావలయునని, 20 వేలతో నేమియు పని చేయలేము. ప్లానులన్నిన ప్లానులను వ్రాయించి ఇంజనీయరును పెట్టించినాడు. ఎప్పటిప్లానులే. డైరెక్టరు ఆఫీసులో మాటి ప్లానులు తెప్పించుచుని ఇంజనీయరిని దగ్గరపడి, 50 వేలు కట్టడములకై సామ్మండగ 1,20000 కు ఎస్టిమేటు వేయించినాడు. కష్టపడికష్టపడి ప్లానులు ఎస్టిమేటులు తయారుచేయుగా, తిరుగ 80 వేలకు పరిపోవునట్లు ప్లానులను తయారుచేయమన్నాడు. పనితో ఇంజనీయరు విసిగిపోయినాడు.

మూడుసంవత్సరముల వరకు గవర్న్మెంటు గ్యారంటుకై దరఖాస్తుచేయనేలేదు 1914 లో దరఖాస్తుఫారమును పంపుమని మొదటిసారి ఇనస్పెక్టరుకు వ్రాసినాడు. 1916 వరకు ప్లానులు పూర్తి యైనవి. గవర్న్మెంటు గ్యారంటుకు ఊరకభరనపుటాకారమును చూపినచాలును. ప్లానులకై అంతఆర్భాటమును అవసరములేదు. ఎస్టిమేటు అవసరమేలేదు.

1914సం జూన్ 1వ తేదీ గ్రాంటు దరఖాస్తును తంబళలసి యుండగా ఆగస్టువరకు నూరకొనెను. ఏప్రిలునుంచి హెడుమాస్టరు గ్రాంటుదరఖాస్తు త్వరగా పంపవలయునని ముద్దయిని తొందరచేయు చుండెను. కాని ముద్దయిచేతనుంచి జవాబు రాలేదు. కాలము గడచి పోయెను. కాల యాపనము చేయుటకు ముద్దాయి యుద్దేశము.

చివరకు కేసుచేసిన పిమ్మట 9-11-15తేదీని ముద్దయి ఇనస్పెక్టరుపేర గ్రాంటును గూర్చివ్రాసివాడు. అప్పటికి దరఖాస్తుగడువుగడిచి పోయెనని ముద్దయికి తెలియును. తాను చెప్పేదానికి ఆధారముగ నుండుటకు మాత్రమే జాబును వ్రాసినాడు.

ఎప్పుడు పనిజరుగుచున్నదని చెప్పుచారంభించినాడు. కోర్టుఆఫ్ వార్డ్సువారికి అనుమానము కలిగినది. మేనేజరును కనిపెట్టియుండు మనిరి. కాని మేనేజరుకు సరియైన సమాధానమిచ్చియుండలేదు. ఆఖరుకు రాజాగారితో నీవిషయమై మాట్లాడిన పిమ్మట పనిచారంభించెద వన్నాడు. రాజాగారు తనతో మాట్లాడరని ముద్దయికితెలియును. తెలిసినను రాజాగారితో మాట్లాడవలయు నన్నాడు. ఇదికూడ కాలయాపనముచేయుటతప్ప మరెందుకు కాదు. హైస్కూలును ఏలాగుకు మార్చెద నని డిల్లీనుంచి చిట్టచివరకు తెలియపరచెను. ఆనరబిలు రామచంద్రిరావుగారు ఏబూకులో కాలేజీ పెట్టమనిరి కాని హైస్కూలు పెట్టమనలేదు.

ఇనస్పెక్టరు నూజీవీడులో కూడహైస్కూలు పెట్టవచ్చునని అభిప్రాయపడినాడు.


రాజాగారిని హైస్కూలు విషయములో చూడవలయునని ఉద్దేశించినట్లు రుజువుచేయుటకై కొన్ని జాబులను ముద్దయి దాఖలుచేసినాడు. ఊరక అడ్డము పెట్టుచున్నాడే కాని రాజాగారికి ముద్దయితో మాట్లాడుట కిష్టములేదని మేనేజరుగారు స్వష్టముగ చెప్పినారు.

ముద్దయిపక్ష ట్రస్టీలుతాలూకు చాల సొమ్ము నిలువయుండెను. దానిని ఆయాపనులకు ఖర్చుపెట్టునటుల పబ్లిసిటీ అడుగుచుండిరి. కాని సొమ్మునం తాను వినియోగించుకొనెను దానిని కప్పిపుచ్చుకొనుటకై మిషల నన్నిటిని మొదటినుంచి ముద్దయి తన్నుచుండెను. ముద్దయి తాలూకు మనుష్యులసేల సాక్ష్యము వేసికొనలేదు ముద్దాయి వాదన చేయుచున్నాడు. వారు ముద్దయి మనుష్యులకదా. వారుపచ్చి ముద్దయికి ప్రతికూలముగా సాక్ష్యమిత్తురా? నిజము చెప్పరు. అందుచే వారిని సాక్ష్యము వేసికొనినను ప్రయోజనములేదు. ట్రస్టు సొమ్మును మరియొక పేరుపెట్టి తక్కువవడ్డీకి అప్పుపుచ్చుకొని ఎక్కువ వడ్డీతో పెరుగుచున్న తన స్వంత అప్పును తీర్చుకొనుటవలన ముద్దయికి లాభము కలిగినది.

ముద్దయి చెప్పేదానికిని, ట్రస్టు లెక్కలలో నకపడుచున్నదానికిని సంబంధము లేదు. మరణ శాసనములో ప్రాయబడిన ప్రకారము పనిచేయక కాలయాపన జేసెను. నిరర్థకమైన కారణములను చెప్పుచు వచ్చెను. ట్రస్టుసొమ్మును తాను లాభముకై వినియోగించిన మాట నిశ్చయము. దీనిని కప్పిపుచ్చుటకై మల్లిఖార్జున రావుగారికి అప్పిచ్చినట్లు చూపించినాడు. ఇందువలన ముద్దయికి లాభము కలిగినది. కాబట్టి మా చార్జీలోని సంగతులను మేము రుజువుచేసినాము.

ట్రస్టు సొమ్మును వినియోగించలేదని, ముద్దయి పరిమాణము చేయించి కోర్టులో కాగితపరీక్షయందు సాక్ష్యము చెప్పించవలయును. ఫలానిచోట తెచ్చితినని గాని లేదా తన వద్ద ఖజానా యున్నదని గాని చెప్పిన మాత్రమున ప్రయోజనము లేదు. సాక్ష్యములో రుజువు చేయవలెను. తాను అప్పు తెచ్చితినని ముద్దయి చెప్పిన చాలదు. అప్పు ఇచ్చినవాడు బోనులో నెక్కి కాగిసు పరీక్షలో చెప్పవలెను. ఊరక మరియొకచోట అప్పు తెచ్చితినిన ఆనుమానమేపోదు. బోనులో సాక్ష్యము ఇప్పించి తాను మరియొకచోట అప్పు తెచ్చినట్లు ముద్దయి రుజువు చేయవలెను.

భయంకరమైన హత్యలు:—బాబా సాహెబ్ భేకర్గంజి పోలీసుస్టేషనుకు సంబంధించిన కృష్ణవాధ గ్రామములో రెండు భయంకరమైన హత్యలు జరిగెను. రోహిణీపు మారకర్మకరును భార్యయుకి ఏండ్ల వయసుగల బాలుడును తమ రేవు పొలములో పండుకొని యుండగా, ఘాతుకులు కంచెత్రెంచుకొని లోపల ప్రవేశించి రోహిణీకుమారుని రెండు తుండెములుగ ఖండించిరి. అంతట నతనిభార్య తెలివివచ్చి దీపము వెలిగింపగా, ఆఘాతుకు లామెనకూడ రెండు తుండెములుగా ఖండించిరి. బాలుడొక్కడూ దాగుకొని తనప్రాణములను కాపాడుకొనెను. పోలీసువారు కేసు విచారించుచున్నారు.



ముద్రణ స్వాతంత్ర్యము:—ఏమి ఈ దుండగము! ఏమి ఈ ప్రల్లదనము! నా పేరును చెప్పిన మాత్రమున పత్రికలు గజగజలాడును. మాట్లాడరాదు. కలనూడదు. నాయెదుట నిలుచుట కెవరికి తరము?

ఆనిబీసెంటు (న్యూ ఇండియా పత్రిక):—

నీ బంటుతనము నా ముందర సాగునా? నా బంటుతనమును జగమంతయు నెరుగును. నాకలము మెత్తని కలము గాదు. దాని రంగును చూపుము. పొడుగును చూపుము. కఱకును చూపుము. నీకట్టి ప్రేటు నాకలము పోటువకు చాలదు. నీబండ దెబ్బవలన సొమ్ము చెడినను ప్రాణము పోయినను నా దేశభక్తి పెడదారిని బట్టదు. దేశమంతయును నాపట్టుననున్నది. ఇక నీ జార్జన్యము చాలించుట మంచిది.

ఇండియా మంత్రిగారు పంపిన తంత్రివార్త.

లండను, జులై 6:—ఈ తంతివార్త శ్రీ రాజప్రతినిధిగారికి ఈనెల 7-వ తేదీని చేరినది.

ఆంగ్లసేనల విక్రమము మామూలుగా జరుగుచున్నది. ధిక్కరపరులయొద్ద క్రొత్తకందకములను వశపరుచుకొనుటకు జర్మనులు రెండుసారులు తలపడి యోడిపోయిరి. ఇవివర కాక్రమించిన స్థానములన్నిటినిగూడ ఆంగ్లసేనలు నిలుపుకొనగలుగుటయే గాక మరికొన్ని క్రొత్తస్థానములనుగూడ ఆక్రమించెను. ఇప్పటికి పట్టుకొనబడిన జర్మనులసంఖ్య 6000 కు మించినది.

ఫరాసువారు, కార్పూపునుత్తరమునను తూర్పుననును చాల ముందుకుపోయి 1¼ మైళ్లపొడుగున జర్మనుల రెండవస్థానము నంతయు వశపరచుకొనిరి. హోగనును పట్టుకొనిరి. సోముకు దక్షిణమున నవీనమిపము నందలి లోయలుండు మొయినకు పోయిరి. 6 మైళ్ల పొడుగున జర్మనుల రెండవపక్షి యంతయు నిపుణు ఫరాసువారి వశమైనది.

సోమునొద్ద కలిగిన నష్టమునుకూడ దీయుటకు జర్మనులు కెర్డెలునొద్ద చాల తీవ్రముగ పోరుచున్నారుగాని అరకోరు ప్రాంతమున వా రతితీవ్రముగ పోరినను వారికేమియును లాభము కలుగలేదు.

చాలచోట్ల రష్యనుల అధికసేనలతో జర్మనులు తలపడినను రష్యావారు కాలుగదల్పకుండ పోరిరి. నీస్టరు నదికి ఈ డితట్టున రష్యావా రధికసేనలతో జర్మనుల నోడించి తరిమిరి. భారనోవిచ్చికి ఉత్తరమునను ఆగ్నేయమునను పోరు జరుగుచున్నది చార్టోరిస్కుకు వాయవ్యమున రష్యావారు జర్మనుల మండ్లతీరకందచెలరపడలను మూడింటిని చేసించిరి. అచట జర్మనులు భూమిమందుగనులను గూడపెట్టిరి. జకర్స్కిప్రాంతమున రష్యావారు శత్రువుల మొదటి కందకములను ఆక్రమించిరి.

ఇటలీవారు ఆడిజే బెల్టంటాలమధ్య మొయినకు పెద్దలు టలో పనుబియో, ఉత్తర ఆస్టికో భాగములందు ఆస్ట్రియావారు తీవ్రముగ నెదిరించి గాని ఇటలీవారు ముందునకు తోసికొనిపోయి కారోన్నో, సెల్వగియో కొండలను పట్టుకొనిరి. బార్డో ఈశాన్య భాగమునందు ఇటలీవారు ఆస్ట్రియావారిని తరిమిరి.

సిలా జూలై 7.—3 తేదీలనుండి ఈ క్రింది తంతివార్త హిందూదేశ కార్యదర్శియండి రాజ ప్రతినిధికి వచ్చినది.

ఆంగ్లరంగము.

శత్రువులు ఇతర స్థానములనుండి అనేక పటాలములను మున యెత్తుట చేసినను మొండిగుద్ధము చేయుచున్నారు. విపరీత వర్షమును వరదలును మనకు గొంత యాటంకము నిచ్చినవి లాబాశెల్ వద్ద తీవ్రయుద్ధము జరిగినది. ఒకసారి జర్మనులు ఇరిభద్రకు గోల్పోయిరి ఒక చిన్న గ్రామమును మనుల తీసికొనిరి. కాని వారిని మేము వెంటనే తరిమివేసితిమి. ఒక యడవియందు కొన్నికొన్ని చోట్ల మేము ముందుకువచ్చితిమి. ఖైదీలనేకులను, మందుసామాగ్రులను స్వాధీనము చేసికొంటిమి. మేము స్వాధీనము చేసికొనిన స్థానముల నన్నిటిని మనుల పోకుండ కాపాడుచున్నాము.

పరాను రంగము

వెర్డను రంగమున పరాసువారు ఆలసిపోయి యున్నారనియు, ఏమియు చేయజాలరనియు, బ్రిటిషువారు మాత్రమే క్రిస్తుత్వము తమ్మొకిరించగలవా రనియు తలచి జర్మనులు బ్రిటిషు రంగమున అనేక పటాలములను జేర్చిరి. ఇంగ్లీషులను బ్రిటిషువారు అతిభయంకరయుద్ధమును భరింపకలసి వచ్చినది.

క్రైస్తువపత్రికా పాపిస్ బిషపుకు డిల్లులెటరు వ్రాసినాము. పరాసువారు తమ ఎముటయును నాలుగు కోట్ల పటాలములను మాత్రమే కూర్చిరి. మిగతుండలివారు ఎముట 26 పటాలమును లున్నవని అంచనయు వచ్చియున్నారు. బ్రిటిషువారి ఎముటనున్న సైన్యములో ఒక ప్రధ్యముగార్డు కవబడెను. ఆర్మెంటియున్నవద్ద శత్రువులు విజృంభింపజాలిరి గాని వారిని తరిమివేసితిమి. సోమునదికి దక్షిణముపరాసువారు ఫిరంగులను పృద్ధి జేసి హోగ్ అను స్థలమునకు మూడుమైళ్లదూరమునకు వచ్చిరి. వెర్డనురంగమున మొండి యుద్ధము జరుగుచున్నది. తియోమాంటుపద్ద జర్మనులు అయిదారులు ఓడిపడి మరల కెళ్లెట్లో పోరి తిరుగ్నిర్వ్య బలమున ఆస్థలమును సాధించిరి.

రష్యా రంగము.

రష్యను సేనా ముఖమును కోర్నిలోవు నుంచి మొట్టడించు చున్నారు. బారనోవిచ్చికి ఈ కాన్యమున 20 మైళ్లదూరమునందు రష్యనురక్షక పంక్తులను ఛేదించిరి. లజ్జుబద్ద తీవ్రయుద్ధము జతిగినది. కోవెల్ ప్రక్కనే శత్రువులు మొట్టమొదలున్ని యు భగ్నము లైనవి. లిపాకు దిశలను చాల గూడము లయినవి. రష్యనుసేనలు జర్మనులను వెంబడించు చున్నవి.

ఇటలీ రంగము


తీవ్రముగు యుద్ధము జతిగినపిమ్మట మేము ఇటలీవారి విస్తీయూలో స్థలములలను, బోల్జానోవద్దగు వాల్సుగాన రెండవ కొన్ని స్థానములను స్వాధీనము చేసికొంటిమి.

తూర్పు ఆఫ్రికా రంగము

కొండోయినండు మొద్ద జర్మను స్థానములనుండి శత్రువులు పాఱిపోలి సెంటర్లు రైలుమే ప్రాంతమునకు వెడలిపోయిరి. మిగతాయంతయు నరల్ స్మట్సు తెలుపుచున్నాడు.

విషయానుక్రమణిక.

బొమ్మరపోతురాజు	3
మూలబీజ ట్రస్టుకేసు	4
స్థానికవార్తలు	5
ప్రధాన వ్యాసము	
ఇంటర్మీడియేటు ఫలవిమర్శ	6
కృష్ణాజిల్లా - ద్రోణంచాయితీలు	7
పరోపాయహాస సంగ్రహము.	
విశేషవార్తలు	8
దేశీయవార్తలు	9-10
ఇంగ్లీషు పేపర్లసారాంశాలు	11-12-13
ఆంధ్రదేశము, చిత్రవార్తలు	14



ఆంధ్రపత్రిక

1916 వ సం॥ జూలైనెల 8-వ తేది

శనివారము.

ఇంటర్మీడియేటు ఫలవిమర్శ

—:o:—

మన విశ్వవిద్యాలయమువారు మేలుకొనుచున్నారు. ఇంటర్మీడియేటు ఘోరఫలములు నేటికి పేపరినిసూర్యకిరణము లయినవి. కండ్లు నులుము కొనుచు పడియుండు కాలము గడచిపోయినది. కొందరకైనను సంశయిపదభ్రమలు తేటతెల్లమయినవి. కొందరకు చుక్కకు మూడు తాకియుండిన తాకియుండవచ్చును. తమ బిడ్డలు తిండిబంధువులు ఇంటర్మీడియేటున కాహుతియు యుండవచ్చును. ఇహాహుతియగుటను అసమర్థతయే అర్హత కాయ. విద్యార్థి బుద్ధిమంతుడు కావచ్చును దిన మెల్లయు చదువ వచ్చును. గ్రంథము లన్నియు త్రిప్పి త్రిప్పి పఠనము చేయవచ్చును. ఉత్తమ శిక్షాశాలలో అధ్యయింప వచ్చును. పరీక్షలో నసేక విషయములలో చక్కగా ప్రత్యుత్తరములు వ్రాయనవచ్చును. వీను చేసిన నేమి, నూటిలో 2½ గుర్తులపల రాక పోయిన యెడల పోయిన యాడే. ఇది జూదము. పరీక్ష కాదు. పాండిత్యపరిచ్ఛేదమునకు సాధనము గాదు. ఇట్టి ఒట్టిదానిలో విశ్వవిద్యాలయ సభ్యుని బంధువైన నేమి? కొమరుడైన నేమి? అందరొక్క నముద్రములో బడినవారే. వీరిని లేవనెత్తు టకు ఇదివరకు ప్రయత్నములు జరిగినవి. పరీక్షకు మూడు పర్యాయముల కంటె ఎక్కువ రాకూడదను విధ్యుపదము తొలగినది. పేరు విషయమున మరల పరీక్ష రాయ్యనక్కరలేదను ఉపక్రమము కూడ చేబడినది. కాని అది సాగలేదు. విశ్వవిద్యాలయ సభ్యులు అడ్డుపడినారు. అప్పటి కింకను కాతివ్య పాపము కండలేదు. కాబట్టి ఉపక్రమము ఓడి పోయినది. మరియొక సంవత్సరము ప్రవేశించినది. మరియొక పర్యాయము విద్యార్థుల గోడులు వినబడినవి. 'సూక్ష్మం సైనేలులో గట్టెక్కలేక ఎక్కితిమి. ఇంటర్మీడియేటు విస్తారతరసముద్ర మైనది. ఎంత పాటుపడినను అలలు విజృంభించి మమ్మును నెట్టివేయుచున్నవి మాగతి ఏమి' అను హాహాకారనినదములు చెలగినవి. కొందరలకు సహింపలేక ఆత్మహత్య చేసికొనినారు కొందరు గుండెబ్రద్దలై చని పోయినారు, నేను మే మొక విద్యార్థిచరిత్ర మరియొక చోట ప్రకటించినాము. చదువరులు తప్పక పఠింతురుగాక. విద్యార్థి మాయువరము వాడు. అతనితండ్రి శ్రీమంతుడు. విద్యార్థి రెండు పర్యాయములు చదివిచదివి ఇంటర్మీడియేటులో తప్పినాడు. ఓపికపట్టి మూడవపర్యాయము చదువ తలపోసినాడు. కళాశాలలో నుండల చేర్చుకొనవలసినదని తాను ఇదివరకు చదివిన కళాశాలాధ్యక్షుని కోరినాడు. ఆతనికి ఇట్టి దరఖాస్తులు పంపిన రెందరు? లెక్కలేదు. అత డేమి చేయగలడు. చేర్చుకొనజాలనని తెలిపినాడు. చదివిన కళాశాలలోనే ప్రవేశము దొరకలేదు. ఇతర కళాశాలలు చేర్చు ననుమాట కల్ల. విద్యార్థికి నిరాశ జనించినది. ఇంటికి తరలిపోయినాడు. ఇటిలో కాలు పెట్టీ పెట్టకముందే మెదడున రక్తనాళములు బ్రద్దలైనవి. తరువాతినంగతి చెప్పనేల. తల్లిదండ్రుల కడుపు దగ్ధమై చనినది. ఊర్ధ్వశ్వాస సంభవము లింతకాము లేవు. బరువు మోయులేని దైనది. వాతావరణమే నిరాశతో నిండిపోయినది. ప్రతి విద్యార్థి ముఖంబురు బిక్క ముఖమే యైపోయినది. ఇంకను విశ్వవిద్యాలయ సభ్యులు నిద్రింతురా? నిద్రింప నెంచినను వారి కది సాధ్యము కాదు. ఈ నెల 21-వ తేదిన విశ్వవిద్యాలయపు విశేష సభ సమావేశము కాకున్నది. విశ్వవిద్యాలయసభ్యులు కొంద రొకవిజ్ఞాపనమును పంపి ఈ సభను నియమింపించినారు. కె. ఆర్. గుమస్వామి అయ్యరుగారొక తీర్మానమును దెత్తురు. లక్ష్మీనరసునాయడుగారొక తీర్మానమును ఉపపాదింతురు. న్యాయమూర్తి టి. వి. శేషగిరి అయ్యరుగారు మరి రెండు తీర్మానముల నుపపాదింతురు. ఈనాలుగు తీర్మానములు ఇంటర్మీడియేటుకు సంబంధించినవే. లక్ష్మీనరసు నాయడుగారిని బట్టి ఇంటర్మీడియేటులో మొత్తము 265 గుణములు వచ్చిన చాలును. ఒక్క విషయములో తప్పినను దోషము కాదు. ఆంగ్లములోను దేశభాషానచనరచనలలోను నూటికి 35 గుణములు గడింపవలెను. లేదా ఇతర విషయములలో నూటికి ముప్పది వచ్చియుండినను చాలును. శేషగిరి అయ్యరుగారు కోరునది మొత్తము మీద నూటికి ముప్పదియైదు గుణములు. ఇంగ్లీషులో నూటికి ముప్పదియైన రావలెను ఐచ్ఛిక భాగమున 25 రావలెను. ఈ యుపక్రమములు రెండును శ్లాఘాపాత్రములే. వీనిని మన విశ్వవిద్యాలయమువారు చక్కగా ఆలోచింపక తప్పదు. ఉపపాదకుల యుద్దేశమును అర్థముచేసికొనక తీరదు. ఏదో యొకరీతిని ఇంటర్మీడియేటు పరీక్షా ఫలములను పునర్విమర్శింపక మానరు. అయిన నిప్పుడో కొన్ని వ్యతిరేకధ్వనులు వినిపించుచున్నవి. ఆంగ్లభాషా ప్రాముఖ్యము పోవునను మొట్టి ప్రారంభమయినది ఈ ప్రాముఖ్యమే ఇంతస్థితిని దెచ్చిపెట్టినది. దీనివలననే దక్షిణ దేశమంతయు సంక్షుభిత మగుచున్నది. ఇది యేనాటి యుపక్రమముల కెక్కువగా నడ్డము తగుల గలదు. దీనిని తరించుట మన సంస్కర్తలకు ప్రథమ కర్తవ్యము. ఆంగ్లభాషా మోహము నింకను సాగ నిచ్చినయెడల ముక్తి లేదు. ముమ్మాటికినిలేదు. ఆంగ్లపండితుల ఆటలు దప్పిననే మన విశ్వవిద్యాలయము బాగుపడును. అంతదనుక నెంత చేసినను వంత తప్పదు. ఈరహస్యము నెరుంగనున్న ప్రయోజనము సున్న. విశ్వవిద్యాలయ సభ్యులెంత పూత పూసినను అది ప్రాతగోడకు పూసిన పూతయే. పూత పూయ చుండవలసినదే గాని గోడ గట్టిపడు మాటమాత్రము కిల్ల. విశ్వవిద్యాలయ కార్యనిర్వాహకులకు మనమెరుకపడి చెప్పట ఆపశ్యకము. మన విద్యార్థులకు కావలసినది విషయవిజ్ఞానము. మానసవికాసము. పరభాషాసూక్ష్మజ్ఞానము కాదు. మానస సంక్షోభము కాదు. మానసమథనమును గాదు. విశ్వవిద్యాలయ సభ్యులు, అందులో స్థానిక సభ్యులు, చిక్కిన సమయమును పోనాడకుందురుగాక! శక్తికొలది పోరాడుటకు వెనుదీయకుందురుగాక! విద్యార్థుల మేలును దేశపుమేలును మఱవకుందురుగాక! దక్షిణ రాజధాని సరస్వతి నేటి శృంఖలములనుండి విముక్తమై చిరునగవుతో తన యనుంగుల నాశీర్వదించి ప్రసాదభాసురవదన యై కీర్తివడయుగాక!

చీనా శలవరము

యూన్షికే చనిపోయి కొంతకాలమైనది. చీనాగతి ఏమగుచున్నదో ఎరుగుట కష్టము. చీనా తంత్రివార్తలు ఎక్కువ వచ్చుట లేదు. ఐరోపా ఘోరసంగ్రామమే తావు నంతయు ప్రింగివేయు చున్నది. నిన్న నేడు చీనానుండి ఒకటి రెండు వార్తలు వచ్చియున్నవి. వాని యర్థము స్పష్టముగా తెలియుట లేదు. అంతయు చక్కగా జరుగుచుండ లేదనుట స్పష్టము. అధ్యక్షుడు 'లీ' శాంతి ప్రకటించినాడు. పరగణాలలో యుద్ధము ఆగవలసినదని కోరినాడు. జనులలో శాంతి సమకూరునని ఎదురు చూచుచుండినాడు. తిరుగుబాటునకై ఏర్పడిన సేనలు పగులగొట్టుట కొదవగా నుండినది. ఇట్టిస్థితిలో క్వాంటాగు పరగణాలో ఈ క్రింది సంభవము జరిగినదట. లీలిట్సుక్వాను అనునత డొక చీనాసేనాని, 'అతడు' సైన్యము లను యూనను పరగణానుండి ఉత్తరము భకు తీసికొని పోవుచుండెను. షింగోవను అను పట్టణముకడ్డకు వచ్చెను. (షాగుషు యెక్ అను పట్టణమే పటములో కన్పించుచున్నది. షింకోవను అనునది షాగుషుయెక్ పదమున కవభ్రంశము కావచ్చును.) అచ్చట తనకు సరఫరా కావలెనని కోరెను. ద్రవ్యమును కోరెను. 3900 డాలరులమ ప్రజలిచ్చిరి. అంతటితో అతనికి తృప్తి కాలేదు. మరి పండ్రెండువేలు కావలయు ననెను. అది దొరకలేదు అంతట నాతనికి సహాయము తప్పినది. కెల్గాఫు తీరులను ప్రేరేపించి వైచినాడు. రైల్వేగార్డులను కట్టుకొనినాడు. కట్టణమును ముట్టడించినాడు. గుండ్లు పట్టణముమీదికి బరపినాడు. ఇండ్లు వాకిండ్లు పడగొట్టినాడు. ప్రజల కెంతో నష్టము కలిగించినాడు. ఎందరో ప్రజలు ప్రాణములు పోగొట్టుకొనినారు. ఎందరో ధనధాన్యములను గోల్పోయినారు. చేయున దేమికలదు? పట్టణములో విదేశప్రభుత్వముల ప్రతినిధులకలడు కదా! ఆతని మూలకముగా ప్రజలు నేనాకి పండేశము పంపినారు. క్వాంటుంగు పరగణానుండి సైన్యము లతో వెడలిపోవలసినదని అతనిని కోరినారు. పర్వస్వరము ఆవల ఏర్పాటుచేసికొనవచ్చు ననినారు. ఇది యొక్కవార్త. దీనియర్థము సులభము. చీనా

లో అధ్యక్షుని అధికారము ఇంకను పూర్తిగా జరుగుటలేదు. అచ్చట సేనాపతి విచ్చలవిడిగా తిరుగుచున్నారు. దోపిడికితరుణము దొరకియెడల దోచుకొనుచున్నారు. ఈవిపరీత స్వాతంత్ర్యము కొద్దిగా నున్నదో యెప్పుడగా నున్నదో చెప్పజాలము. ఇంకను సంగతులు తెలియవలసియున్నవి. నేటివార్త మరియొక్కటి ఈయుద్యమమును ఉభయపక్షములను రెట్టింపుచేయుచున్నది. మన ఇండియా ప్రభుత్వమువారొక ఉత్తరువు ప్రకటించినారు. చీనాలో ఏవిధమైన వ్యాపారమును నడుపగూడదని నిషేధించినారు. కొన్ని సంఘములకు మాత్రము వ్యాపార స్వాతంత్ర్యమిచ్చినాము. ఆసంఘము లేవియో మఱందు తెలియవలసియున్నది. హైందవలాభ నష్టము లప్పుడు కాని తేలవు. వానిలో మన కీకార్యసమున పనిలేదు. ఈ నిషేధమునకు కల్గ యుద్దేశము మాత్రము ఊహింపవచ్చును. చీనామూలముగా జర్మనీకి సహాయమగు చుండవలెను. లేకపోయినయెడల హైందవ వ్యాపారము నంతయు ప్రభుత్వమువారు నిరోధింపరు. చీనా మూలకముగా శత్రువునకు లాభము కలుగుట అనగానేమి? చీనాలో జర్మనీ పక్షపాతము న్న ట. జర్మనీ చీనాలో తన మనుష్యులను పెట్టిపనిచేయించు చున్నది. అల్లరులను కలిగించు చుండవచ్చును జర్మనీకాక చీనాలో పలుకుబడి గల విదేశ రాష్ట్రములు ఫ్రాన్సు, రష్యా, ఇంగ్లండు, జపానులు. ఇవి జర్మనీకి విరోధులు. వీరిని ముప్పుతిప్పలు పెట్టుట జర్మనీకి హృదయానందము. ఆ కార్యము నెరవేరుటలో చీనా చచ్చినను జర్మనీకి సంతాపము లేదు. కాబట్టి జర్మనీ చీనాలో నానాకుట్రలు చేయుచుండవలెను. జపానునకు కలవరము పెట్టినయెడల రుష్యాకు చెరుపు చేయవచ్చునని కదా జర్మనియెత్తు జపాను బలములు విదేశజుల సంరక్షణార్థము చీనాలో దిగియున్నవి. ఏదో తగాదా కల్పించిన జపాను చీనాలకు పోరాటము పెట్టవచ్చును ఇది జర్మనీకుయుక్తి. దీనిని ప్రతిఘటించు శక్తి జపాను రుష్యా ఫ్రాంసు ఇంగ్లండుల రాజనీతిజ్ఞులకు లేదనుకొనజాలము. అయినను చీనాసంగతులను మనము అవశ్యము జాగరూకతతో గమనించుట యవసరము.

కృష్ణాజిల్లా—క్రొత్తపంచాయతులు.

